క్లుప్తంగా

పోషకాహారంతోనే రక్తహీనత దూరం

ఫిరంగిపురం: పోషకాహారం తీసుకోవడం ద్వారానే గర్భిణులు, బాలింతలకు రక్తహీనత దూరం చేయవచ్చని వైద్యాధికారి పి.ఎస్తేరు రాణి అన్నారు. మండల కేంద్రంలోని సచివాలయం –3 పరిధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా ఫిరంగిపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. 321 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈసందర్భంగా గర్భిణులు, బాలింతలు రక్తహీనత తొలగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార పదార్థాలు గురించి వైద్యురాలు పి.ఎస్తేరురాణి అవగాహన కల్పించారు. ప్రతిరోజు పోషకవిలువలతో కూడిన ఆకుకూరలు, క్యారెట్, బీట్రూట్, పాలు, కోడిగుడ్లు వంటి పదార్థాలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటరమణ, హెచ్‌వీ అన్నమేరి, ఎంఎల్‌హెచ్‌పీ గోవర్ధన, ఏఎన్‌ఎం భారతీజ్యోతి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



సత్తెనపల్లి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన పట్టణంలోని విజేత బార్ అండ్ రెస్టారెంట్ ఎదుట మంగళవారం జరిగింది. వివరాల మేరకు..పట్టణానికి చెందిన షేక్ ముస్తఫా (46) రోడ్డుపై వెళ్తుండగా గుంటూరు వైపు నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ముస్తఫా పైనుంచి కారు వెళ్లడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని హుటాహుటిన చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. చెవుల్లో నుంచి రక్తస్రావం కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెనాలిలో కూటమి అభ్యర్థి మనోహర్ గెలుపు

- తొలిరౌండ్ నుంచి ఏకపక్షంగా సాగిన కౌంటింగ్
- 48,112 ఓట్ల ఆధిక్యత



రిటర్నింగ్ అధికారి ప్రఖర్ జైన్ నుంచి డిక్లరేషన్ తీసుకుంటున్న మనోహర్

తెనాలిరూరల్: తెనాలి అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పోటీ చేసిన కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ విజయం సాధించారు. తన సమీప అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్‌పై 48,112 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. తొలి రౌండ్‌లోనే మనోహర్‌కు 7,354 ఓట్లు రాగా శివకుమార్‌కు 3,520 ఓట్లు పోలయ్యాయి. అక్కడి నుంచి వరుసగా 21 రౌండ్లలోనూ మనోహర్ ఆధిక్యం కొనసాగింది. ఆయనకు మొత్తం ఈవీఎంల ద్వారా 1,21,927 ఓట్లు రాగా, శివకుమార్‌కు 74,682 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్‌లో మనోహర్‌కు 2,034 ఓట్లు పోల్ అవగా శివకుమార్‌కు 1,167 ఓట్లు దక్కాయి. కాగా ఈ ఎన్నికల్లో తెనాలి అసెంబ్లీ నియోజకవర్గంలో నోటాకు ఈవీఎంలో 1,382 ఓట్లు పడగా పోస్టల్ బ్యాలెట్‌లో 30 ఓట్లు వచ్చాయి. మొత్తం 3,626 పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో 359 తిరస్కరణకు గురయ్యాయి. మొత్తం 2,06,355 ఓట్లు పోలవగా మనోహర్‌కు 1,23,961 ఓట్లు, శివకుమార్‌కు 75,849 ఓట్లు దక్కాయి.

మనోహర్‌దే రికార్డు మెజార్టీ



దొడ్డపనేని ఇందిర (ఫైల్)

తెనాలిరూరల్: తెనాలి నియోజకవర్గంలో నాదెండ్ల మనోహర్ రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించిన అభ్యర్థిగా ఆయన రికార్డులకెక్కారు. నియోజకవర్గానికి 1952 నుంచి ఇప్పటి వరకు 16 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆలపాటి వెంకట్రామయ్య, దొడ్డపనేని ఇందిర, నాదెండ్ల భాస్కరావు, కొణిజేటి రోశయ్య వంటి రాజకీయ ఉద్దండులు పోటీ చేశారు. వీరి లో అత్యధిక మెజార్టీ సా.ధించిన అభ్యర్థిగా దొడ్డపనేని ఇందిర పేరిట ఇప్పటి వరకు రికార్డు ఉంది. 1967లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన ఆమె, స్వతంత్ర అభ్యర్థిపై 32,335 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఇప్పటి వరకు ఇదే నియోజకవర్గంలో రికార్డుగా ఉంది. తాజా ఎన్నికల్లో ఆ రికార్డును మనోహర్ తిరగరాశారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్‌పై 48,112 ఓట్లతో గెలుపొందారు.

భక్తిప్రపత్తులతో సాయి సత్య వ్రతాలు



సాయి సత్య వ్రతంలో భక్తులు



ప్రత్యేక అలంకరణలో బాబా

నగరంపాలెం: స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ షిర్డీ సాయినాథ మందిరంలో 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. ఉదయం మంగళ ధ్వని, కాకడా హారతి, బాబా వారికి రుద్ర నమక చమకాలతో పంచామృతాభిషేకం, అలంకార పూజ, అష్టోర సహస్ర నామార్చనలను పేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సామూహిక సాయి సత్య వ్రతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం సాయి చాలీసా, గురుచరిత్ర పారాయణం జరిపారు. కార్యక్రమాలల్ని ఆలయ అధ్యక్షుడు మామిడి సీతారామయ్య, గౌరవ అధ్యక్షుడు మామిడి రామారావు పర్యవేక్షించారు.

నిబంధనలు అతిక్రమించి విజయోత్సవాలు

కొల్లూరు : ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా టీడీపీ, జనసేన శ్రేణులు విజయోత్సవ ప్రదర్శనలు నిర్వహించడం విమర్శలకు తావిచ్చింది. ఎన్నికల అనంతరం మంగళవారం ఓట్ల లెక్కింపు నేపథ్యంలో రెండ్రోజుల పాటు ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, ప్రదర్శనలు, బాణాసంచా కాల్చరాదన్న ఎన్నికల సంఘం ఆదేశాలకు విరుద్ధంగా కొల్లూరులో మంగళవారం మధ్యాహ్నం నుంచి టీడీపీ, జనసేన శ్రేణులు ప్రదర్శనలు చేస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యారు. మధ్యాహ్నం నుంచి టీడీపీ, జనసేన శ్రేణులు ద్విచక్ర వాహనాలకు ఆయా పార్టీల జెండాలను కట్టుకుని ప్రదర్శనగా వీధుల్లో సంచరిస్తూ బాణాసంచా కాలుస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలను బేఖాతరు చేశారు. సాయంత్రం మండలంలోని పలు గ్రామాలకు చెందిన టీడీపీ, జనసేన శ్రేణులు భారీగా వీధుల్లోకి తరలివచ్చి ప్రదర్శన నిర్వహించడం విమర్శలకు దారితీసింది. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుకుంటూ, వీధుల్లో డప్పుల విన్యాసాల నడుమ ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్లతో హల్‌చల్ చేస్తూ ప్రదర్శనలు నిర్వహించినా ఎన్నికల నిబంధనలను అమలు చేయాల్సిన పోలీసు, రెవెన్యూ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మతి స్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య



వెల్దుర్తి: మతి స్థిమితం లేని ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన బొమ్మనబోయిన సిద్దయ్య (33) ఎంఏ చదువుకొని ఉద్యోగం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉద్యోగం రాకపోవటంతో రెండేళ్ల నుంచి మతి స్థిమితం కోల్పోయాడు. ఈ నెల 2వ తేదీన ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి.. సాయంత్రం వరకు సిద్దయ్య తిరిగి ఇంటికి రాకపోవటంతో బంధువులు గ్రామంలో విచారించినా ఎక్కడా లేడు. మంగళవారం ఉదయం గ్రామ సమీపంలోని గంగలకుంట రోడ్డుకు పక్కన గల చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సిద్ధయ్య మృతదేహాన్ని చెట్టు నుంచి తొలగించి పోస్టుమార్టం నిర్వహించారు. సిద్ధయ్య తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. అనంతరం బొమ్మనబోయిన పెద బ్రహ్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చారిత్రక స్థలం పరిరక్షణ ఎక్కడ?

దృష్టిపెట్టని యంత్రాంగం



మల్లెపాడులోని దిబ్బ



దిబ్బ మీద ఉన్న వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న రావి చెట్టు

తెనాలిరూరల్: తెనాలికి ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. తెనాలి రామకృష్ణ కవి ఆ నేపథ్యానికి మరింత ఖ్యాతి తెచ్చారు. అయితే తెనాలిలోనే ఉన్న ఓ చారిత్రక స్థలం ప్రస్తుతం ఆదరణ లేక కునారిల్లుతోంది. తెనాలికి ముందే నాగరిక ప్రాంతంగా విరాజిల్లిన లోహ యుగపు జనావాసం వుల్లెపాడులోని చారిత్రక స్థలం పరిరక్షణకు ప్రభుత్వం ఇంకా ఉపక్రమించలేదు. రక్షిత స్థలంగా ప్రకటించిన పురావస్తు శాఖ, దీని పరిరక్షణ కోసం ఏర్పాట్లు చేసినా ఆక్రమణలు తప్పలేదు. కంచె తొలగించి రాకపోకలు సాగించటమే కాదు, స్థానికులు బహిర్భూమిగా వినియోగిస్తున్నారు. నివాసాలు, గడ్డివాములు, పశువుల పాకలు సరేసరి! క్రీస్తు పూర్వం ఒకటో శతాబ్దం, క్రీస్తు శకం రెండో శతాబ్దం వుధ్య శాతవాహనుల కాలం నాటి జనావాసంగా వుల్లెపాడును పేర్కొంటారు. తవ్వకాల్లో బయటపడిన నలుపు, ఎరుపు కలిగిన ఎర్రని వుట్టి పాత్రలు, వుట్టి పూసలు, ప్రత్యేక కొలతలు కలిగిన ఇటుకల్లో ఈ ఆనవాళ్లు కనిపించాయి. 1882లో ఈ ప్రాంతంలో పర్యటించిన అప్పటి కృష్ణా జిల్లా కలెక్టర్ రాబర్ట్ సివెల్, ఇక్కడ తొలి చారిత్రక (శాతవాహనుల కాలపు) జనావాసపు అవశేషాలున్నట్టు గుర్తించారు. అప్పట్లో గుంటూరు ప్రాంతం కృష్ణాజిల్లా పరిధిలో ఉండేది. ఆ తర్వాత దాదాపు 90 ఏళ్లకు అంటే 1970 ప్రాంతంలో ఆ ప్రదేశాన్ని పురావస్తు చట్టం (1960) ప్రకారం చారిత్రక స్థలంగా ప్రభుత్వం ప్రకటించింది. 1987–89లో రెండుసార్లు 2.5 ఎకరాల విస్తీర్ణంలో పురావస్తు శాఖ చేసిన తవ్వకాల్లో ఇక్కడ తొమ్మిది మానవ నివాస పొరలను కనుగొన్నారు. ఆ ప్రాంతం క్రీస్తు పూర్వం అయిదో శతాబ్ది నుంచి క్రీ.శ మూడో శతాబ్ది వరకు ఎనిమిది శతాబ్దాల పాటు వర్ధిల్లిన నాగరిక కేంద్రంగా గుర్తించారు. పూర్వం ఈ గ్రామం 'ప్రతీ పాలపురం', 'పిథుండ నగరం' అయివుండొచ్చనే అభిప్రాయముంది. ఈ గ్రామానికి ధాన్య కటకం జనపదం. భట్టిప్రోలు నగరంతోనూ సంబంధాలుండేవి. ఇక్కడ లభించిన ఇటుకల పరిమాణం, భిక్షాపాత్రలు, రోమను మట్టి పాత్రల నమూనాలతో ఈ అభిప్రాయానికొచ్చారు. ఇక్కడి కట్టడాల్లో ఇటుక, మట్టి మినహా పాలరాతి ప్రస్తావనే లేనందున అమరావతి, చేబ్రోలుకన్నా పురాతనమైందనే వాదన ఉంది. 1987లో తవ్వకాల అనంతరం. చుట్టూ ఇనుప కంచె వేసి బోర్డు, గేటు నిర్మించారు. కాపలాదారును ఉంచారు. ఆ తర్వాత ఇటుకేసి చూడలేదు. సహజంగానే ఆక్రమణలు మొదలయ్యాయి. కొన్ని ఇళ్లు, గడ్డివాములు చొచ్చుకువచ్చాయి. నాలుగైదు సెంట్ల స్థలంలో భారీగా వుట్టిని తవ్వేసుకున్నారు. చారిత్రక స్థలం ఆనవాళ్లు కరిగిపోతున్నాయి.

నిధులు కేటాయించినా కానరాని అభివృద్ధి..

ప్రస్తుతం ఫెన్సింగ్, గేటు కనిపించటం లేదు. పురావస్తు శాఖ బోర్డు మాత్రమే కనిపిస్తోంది. ఇందులోంచి స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. బహిర్భూమిగా వినియోగిస్తున్నందున అటువైపు నడవటానిక్కూడా ఇబ్బందిగా ఉంది. పాముల సంచారం అధికమేనంటున్నారు. ఈ ప్రదేశం పరిరక్షణకు 13వ ఆర్థిక సంఘం నిధులు వచ్చాయని అప్పట్లో అధికారులు చెప్పినా, పనులు జరిగిన జాడ లేదు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక 14వ ఆర్థిక సంఘ నిధులు రూ. 35 లక్షలు కేటాయించినట్టు అప్పటి తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రకటించారు. ఆ నిధులు తాత్కాలిక రక్షణ చర్యలకు మినహా మరెందుకూ సరిపోవు. కొద్దినెలల తర్వాత అవి కూడా నిరుపయోగమవుతాయి. అయినా కనీసం ఒక్క ఇటుక వేసిన సందర్భమే లేదు. మరిప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో ఇప్పటికైనా రక్షణ చర్యలు చేపడతారా అన్న ప్రశ్న గ్రామస్తుల్లో వ్యక్తమవుతోంది. పాటి దిబ్బగా పిలుచుకునే ఈ చారిత్రక ప్రదేశంలో మళ్లీ పూర్తిస్థాయిలో తవ్వకాలు జరిపించి, సందర్శనీయ స్థలంగా తీర్చిదిద్దినపుడే ప్రయోజనకరం కాగలదని వారు అభిప్రాయ పడుతున్నారు.

అణువణువు ఆధ్యాత్మికం..సర్వ మతాల సమాహారం

- ఆధ్యాత్మిక ప్రాంతంగా విరాజిల్లుతున్న భట్టిప్రోలు
- కుల, మతాలకు అతీతంగా వేడుకలు
- చారిత్రక ఆలయాలకు పుట్టినిల్లుగా ప్రసిద్ధి
- పునీత శౌరి దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు



ఐలవరంలో దివ్య జంట రథోత్సవాలు(ఫైల్)

భట్టిప్రోలు: భక్తిభావం, ఆధ్యాత్మిక వాతావరణం, ఎటు చూసినా చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్న ఆలయాలతో భట్టిప్రోలు మండలం విరాజిల్లుతోంది. పురాతన దేవాలయాలకు పుట్టినిల్లుగా పేరు గాంచింది. ఉషోదయ వేళ గ్రామాల్లోని ఆలయాల నుంచి వినిపించే భక్తి గీతాలు వీనుల విందు చేస్తుంటాయి. నిత్యం పూజలు, అభిషేకాలతో ఆధ్యాత్మిక పరిమళాలు వెల్లివిరుస్తుంటాయి. కుల మతాలకు అతీతంగా గ్రామస్తులు పండుగలు, ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుపుకోవడం ఇక్కడ ఆనవాయితీ.

భట్టిప్రోలులో ప్రాచీన బౌద్ధ స్తూపం

భారతదేశంలో అత్యంత ప్రాచీన స్థలాల్లో ఒకటిగా నిలిచేది భట్టిప్రోలు బౌద్ధ స్తూపం. దాదాపు 3 వేల సంవత్సరాల క్రితం భట్టిప్రోలు వాణిజ్య, విద్యా కేంద్రంగా విరాజిల్లింది. ఇక్కడ బుద్ధుని అస్థికలపై కట్టిన స్మారక స్థూపమే భట్టిప్రోలు మహా స్థూపంగా గుర్తింపు పొందింది. క్రీ.పూ 500 సంవత్సరాల క్రితం భట్టిప్రోలు ప్రతీపాలపురం అనే పేరుతో ఏర్పడింది. ఇక్ష్వాకురాజు యశోదరుడు ఈ నగరాన్ని నిర్మించాడని చెబుతారు. 1870లో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి చెందిన బాస్వెల్ కృషితో భట్టిప్రోలు చరిత్ర తిరిగి వెలుగులోకి వచ్చింది. 1871లో వాల్టర్ విలియట్, 1874లో నారీస్, 1882లో రాబర్ట్ సీవెల్, 1892 అలెగ్జాండర్, 1894లో బుల్హర్, 1970లో డాక్టర్ ఆర్ సుబ్రహ్మణ్యం జరిపిన తవ్వకాల వల్ల భట్టిప్రోలు చరిత్ర ఆధునిక ప్రపంచానికి తెలిసింది.

శతాబ్దాల చరిత్ర కలిగిన శివాలయం

శతాబ్దాల చరిత్ర కలిగిన అతి ప్రాచీన దేవాలయాల్లో భట్టిప్రోలు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి దేవాలయం ఒకటి. ఇక్కడ ప్రతి ఏడాది ఫాల్గుణ శుద్ధ పౌర్ణమికి రథోత్సవం జరుగుతుంది. భట్టిప్రోలు 'తిరునాళ్ల' గా ఇది ప్రసిద్ధి గాంచింది. ఈ శివాలయంలోని శివలింగం 14వ శతాబ్దం నాటిది. స్వామివారి కల్యాణం ముగిసిన వెనువెంటనే ముఖ్య ఘట్టమైన రథోత్సవం జరుగుతుంది. దాదాపు 40 అడుగుల ఎత్తు, 45 అడుగులు చుట్టు కొలత ఉండే ఈ రథం పురాతన కాలం నాటిది. దీనిని ఆ రోజు భక్తులు పెద్ద మోకులతో (తాళ్ళతో) లాక్కొని వెళతారు. దేవాలయం వద్ద నుంచి స్వామి వారి అత్తవారి ఇల్లు అయిన అద్దేపల్లి అమ్మవారి చెట్టు వద్ద వరకు క్రమతో లాక్కెళుతుంటారు.

అభిముఖాలుగా శివ వైష్ణవాలయాలు

చరిత్ర పుటల్లో ప్రాముఖ్యతను సంతరించుకుని భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్న భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామంలో కొలువైన శ్రీ భూనీళా సమేత శ్రీ వరదరాజస్వామి వారి దేవాలయం ఒకటి. ఇది అతి ప్రాచీనమైన దేవాలయం. వ్యాఘ్ర పాద మహర్షి ఆశ్రమం. శ్రీ రాజరాజ నరేంద్రుని దృష్టిని ఆకర్షించిన పవిత్ర క్షేత్రం. ఈ దేవాలయాన్ని 1512వ సంవత్సరంలో బెజవాడ సామ్రాజ్యాధినేతలు పునః ప్రతిష్ఠించినట్లు దేవాలయంలో శాసనాలు ఉన్నాయి. పెదపులివర్రులో కొలువైన చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ బాలా త్రిపురసుందరి సమేత శ్రీ రాజరాజ నరేంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాలు మహా శివరాత్రి పర్వదినాల్లో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ రెండు దేవాలయాలు పరస్పర అభిముఖంగా ఉండటం ప్రత్యేకత.

శివరాత్రికి ముస్తాబయ్యే బాలకోటేశ్వరుడు

భట్టిప్రోలులో కొలువైన శ్రీ కంచి కామాక్షి సమేత శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవాలయంలో మహా శివ రాత్రి ఉత్సవాలు జరుగుతాయి. ఈ దేవాలయానికి రెండున్నర శతాబ్దాలకు పైగా వెల్లటూరు వంశీకులు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. శివరాత్రికి రైతులు పశు సంపదను తీసుకువచ్చి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తారు.

మత సామరస్యానికి ప్రతీకగా పునీత శౌరీ పండుగ

ఓలేరులోని పునీత ఫ్రాన్సిస్ శౌరి వారి దేవాలయ చరిత్ర ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ దేవాలయం 1770లో విచారణ ఫాదర్ మానెంటి స్వాముల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. 1784లో జొస్టీ స్వాముల వారు దేవాలయాన్ని నిర్మించారు. ఆ తరువాత అనేక పర్యాయాలు ఈ దేవాలయానికి మరమ్మతులు చేశారు. దేశంలో పునీతశౌరీ వారి పేరిట గోవా తరువాత రాష్ట్రంలో ఓలేరు, నరసరావుపేట, ముట్లూరు, మేళ్లవాగు రెడ్డివారిపాలెం, కాట్రపాడు, నల్లపాడులలో ఈ దేవాలయాలు ఉన్నాయి. ఓలేరు దేవాలయం శిథిలావస్థకు చేరడంతో ఈ దేవాలయం సమీపంలో నాలుగేళ్ల క్రితం నూతన దేవాలయాన్ని నిర్మించారు.

గోవాలోని శౌరీ దేవాలయానికి వెళ్ళలేని భక్తులు ఓలేరు దేవాలయాన్ని సందర్శిస్తుంటారు. కులమతాలకు అతీతంగా శౌరి వర్ధంతిని పండుగలా జరుపుకుంటారు.

భట్టిప్రోలు పంచాయతీకి ఢిల్లీ స్థాయిలో పేరు

భట్టిప్రోలు పంచాయతీకి ఢిల్లీ స్థాయిలో పేరుందంటే ఆశ్చర్యం కలుగక మానదు. కోర్టులో పరిష్కారం కాని సమస్యలు కూడా భట్టిప్రోలులో పరిష్కారమవుతాయనే నానుడి ఉంది. ఇప్పటికీ కూడా ఎక్కడైనా తగాదాలు గానీ, డబ్బు విషయంలో ఘర్షణలు గానీ చోటు చేసుకుంటే భట్టిప్రోలు పంచాయతీ చేయండని చెబుతుంటారు. గతంలో సమస్యలను స్థానిక గ్రామ దేవత శ్రీ దండి పార్వతి అమ్మవారి సన్నిధిలో ఉండే రావి చెట్టు రచ్చబండ వద్ద పరిష్కరించేవారని పలువురు పెద్దలు చెబుతుంటారు. అద్దేపల్లికి ఆముదం ఎంత ప్రసిద్ధో భట్టిప్రోలు పంచాయతీకి అంత పేరుంది. ఈ రచ్చబండపై గతంలో 'చిరంజీవులు' సినిమాకు సంబంధించి పంచాయతీ సన్నివేశాలు ఇక్కడ చిత్రీకరించారు. నాగుల చవితి పర్వదినాన్ని ఆబాలగోపాలం సమీపంలో ఉన్న పుట్టల వద్దకు తండోపతండాలుగా తరలి వెళ్ళి పూజలు నిర్వహిస్తారు. భట్టిప్రోలులో దేవతల గుడిగా ప్రసిద్ధి గాంచిన శ్రీ గంగాపార్వతీ సమేత శ్రీవిశలేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక దీపోత్సవం వైభవంగా జరుగుతుంది. ఈ దేవాలయం నుంచి బౌద్ధస్తూపం వరకు స్వర్గ మార్గం ఉందని నానుడి.

మత సామరస్యానికి ప్రతీక మసీదు–దేవాలయం

మతాల పేరుతో వర్గాలుగా చీలి మానవత్వం మంటగల్పి మారణ హోమం సృష్టిస్తున్న ప్రస్తుత విధానాలకు పూర్తి విరుద్ధంగా మసీదు–దేవాలయం పక్కపక్కనే ఒక అడ్డుగోడతో తరాలు తరబడి కొనసాగుతున్నాయి. అద్దేపల్లి పొలిమేర పక్కనే ఉన్న ఈ మసీదు, శివాలయాన్ని తరాల క్రిందట నిర్మించారు. ప్రతి రోజు మసీదులో 5 సార్లు నమాజులు జరుగుతుంటాయి. శివాలయంలో ప్రతి ఏటా కార్తీక మాసంలో ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు జరుగుతాయి. భట్టిప్రోలులో కొలువైన శ్రీ భ్రమరాంభ సమేత మల్లేశ్వర స్వామి వారి అత్తవారి ఇల్లు అద్దేపల్లి కావటం గమనార్హం.

జంట రథాల తిరునాళ్ల

భట్టిప్రోలు మండలం ఐలవరంలో కొలువైన శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనారుషి స్వామి వారు, శ్రీ మార్కండేయ ఈశ్వర భద్రావతి సమేత శ్రీ భావనారుషి స్వామి వారి కల్యాణ మహోత్సవాలు ప్రతి ఏటా వైశాఖ శుద్ధ పౌర్ణమికి వైభవోపేతంగా జరుగుతాయి. కాళవాసురుడు, మూలకాసురుడు అనే రాక్షసులు దేవ దానవులను చిత్ర హింసలకు గురి చేస్తుంటే వారిని సంహరించడం కోసం 20 వేల మంది రుషులు చేసిన యజ్ఞగుండంలో నుంచి ఆవిర్భవించిన 16 సంవత్సరాల బాలుడే భావనారుషిగా పురాణ ఇతిహాసాల వలన తెలుస్తుంది. భావనారుషే మొట్ట మొదటిగా వస్త్రాలను సృష్టించి ప్రపంచానికి అందిచాడనే నమ్మకం ఆయని సంతతి వారైన చేనేత కార్మికులైన పద్మశాలీయుల్లో ఉంది. తమకు జీవనోపాధిని కల్పించిన ఆ మహనీయుడిని తమ కులానికి మూలపురుషుడిగా భావిస్తూ పద్మశాలీయులు ఆయనను పూజిస్తుంటారు. ఎంతో చరిత్ర కలిగిన స్వామి వార్ల పట్ల భక్తి ప్రపత్తులతో ప్రతి ఏటా ఈ కల్యాణోత్సవాలు నిర్వహిస్తున్నారు.

- భట్టిప్రోలు విశలేశ్వర స్వామి దేవాలయంలో నంది విగ్రహం అత్యంత అరుదైనది. ఈ నందికి ఒక చెవి మాత్రమే విరిగి ఉన్నది. పూర్వం నందీశ్వరుడు రాత్రి వేళల్లో నిజ రూపమున విహారం చేసి పంట పొలాలు ధ్వంసం చేయడంతో రైతులు దైవ లీలను గుర్తించగా ఎద్దుపై దెబ్బ వేయగా చెవికి గాయమైంది. ఇదే ఆలయంలో మహా నాగ పడిగ దర్శనమిస్తుంది. ఇది బౌద్ధుల కాలము నాటిది. ఈ విగ్రహాన్ని పూజించిన యెడల నాగదోషాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.
- వెల్లటూరులో ప్రథమ పూజాధిపతి శ్రీ సిద్ధి బుద్ధి సమేత శ్రీ గణపతి స్వామి దేవాలయాల ఆవరణలో పంచాయతన దేవాలయాలు ఉన్నాయి. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం కూడా భట్టిప్రోలులో ఉంది. ఇక్కడ అమ్మవారి జయంతి సందర్భంగా రథోత్సవం నిర్వహిస్తారు. కోనేటిపురంలో కొలువైన శ్రీ వేంకటేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, భట్టిప్రోలు, ఐలవరం, వెల్లటూరు, పడమటివారిపాలెం గ్రామాల్లో కొలువైన శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వార్లు, భట్టిప్రోలు రథం సెంటర్లోని శ్రీ సాయిబాబా వారు, సాధన మండలిలో శ్రీ కృష్ణుడు, భట్టిప్రోలు, అద్దేపల్లి, ఐలవరం, సూరేపల్లి, వేమవరం, వెల్లటూరు, పెదపులివర్రు, ఓలేరు, గొరిగపూడి, గ్రామ దేవతలు శ్రీ దండి పార్వతి, గుండి పార్వతి, అడెమ్మ, పైడమ్మ, పుట్లమ్మ, పోలేరమ్మ, ముత్యాలమ్మ, కట్లమ్మ, మహాలక్ష్మమ్మ, గోగులమ్మ, ఓలేటమ్మ, దేశమ్మ తల్లి దేవాలయాలు, ప్రతి మూడేళ్లకోసారి జరిగే జంపనివారిపాలెం గ్రామ దేవత శ్రీఅంకమ్మ తల్లి, కోనేటిపురంలో కొలువైన పడమటివారి అంకమ దేవర సంబరాలు ఘనంగా జరుగుతాయి. భట్టిప్రోలులోని శ్రీ వేణు గోపాలస్వామి, శ్రీ సంతాన వేణు గోపాలస్వామి, ఐలవరం, వెల్లటూరు, గొరిగపూడి, ఓలేరు గ్రామాల్లో శివాలయాలు ఉన్నాయి. భట్టిప్రోలులోని ఆర్‌సీఎం చర్చికి ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. ఇవే కాక ప్రతి గ్రామం, వాడల్లో రామాలయాలు, ముస్లింలు నివసించే గ్రామాల్లో ఈద్గాలు మనకు దర్శనమిస్తాయి.



రేపల్లె పట్టణంలో నిర్మానుష్యంగా మారిన ప్రకాశం స్కూల్ రోడ్డు



జన సంచారం లేక వెలవెలబోతున్న ప్రధాన రహదారి

రేపల్లెలో రహదారులు నిర్మానుష్యం

- 144 సెక్షన్ అమలుతో ఇళ్లకే పరిమితమైన జనం
- ముందస్తు ప్రచారంతో స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసిన వ్యాపారులు

రేపల్లె రూరల్: ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భాగంగా రేపల్లె నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 144 సెక్షన్‌ను అధికారులు మంగళవారం అమలు చేశారు. రేపల్లె పట్టణంలో 144 సెక్షన్ అమలు చేస్తూ ప్రచారం నిర్వహించటంతో పాటు దుకాణాదారులు, ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించారు. యజమానులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేశారు. దీంతో ప్రజలు ఇండ్లకే పరిమితం కావటంతో రహదారులన్నీ బోసిపోయాయి. ఏ ప్రాంతం చూసినా వెలవెల బోతోంది.

వ్యాధుల నిర్మూలనపై దృష్టి సారించాలి

భట్టిప్రోలు: వ్యాధుల నుంచి కోళ్లను సంరక్షించుకోవాలని పశువైద్యాధికారి బి.లక్ష్మి రంజిత తెలిపారు. వయస్సు, జాతి, లింగ భేదాలతో కోళ్లను వేర్వేరు గదుల్లో ఉంచాలన్నారు. వాటికి చల్లని, పరిశుభ్రమైన నీటిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలన్నారు. షెడ్‌లో గాలి, వెలుతురు బాగా ప్రసరించేలా చూడాలన్నారు. అన్నింటికీ ఒకేసారి టీకాలు వేయించాలని ఆ తర్వాత విటమిన్ల టానిక్‌లు వాడాలని తెలిపారు. నట్టల నివారణ, బాహ్య పరాన్న జీవుల నిర్మూలనకు మందులు వాడుతుండాలని పేర్కొన్నారు. యాంటీ బయోటిక్స్‌ను ఎక్కువ రోజులు వాడితే కోళ్లల్లో పెరుగుదల లోపిస్తుందని, పశువైద్యుని సలహా మేరకు వాడాలని సూచించారు.

అనుమతులు లేకుండా ర్యాలీలు వద్దు

రాజుపాలెం: ఎన్నికల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో మండలంలోని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటణలు జరగకుండా ఎస్ఐ షమీర్ బాష బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం ఎస్ఐ సమస్యాత్మక గ్రామాలను సందర్శించి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నారు. 6వ తారీకు నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపారు. సమన్వయం పాటించాలని, ర్యాలీలు ఊరేగింపులు నిర్వహించరాదని హెచ్చరించారు.

క్లుప్తంగా

పోషకాహారంతోనే రక్తహీనత దూరం

ఫిరంగిపురం: పోషకాహారం తీసుకోవడం ద్వారానే గర్భిణులు, బాలింతలకు రక్తహీనత దూరం చేయవచ్చని వైద్యాధికారి పి.ఎస్తేరు రాణి అన్నారు. మండల కేంద్రంలోని సచివాలయం -3 పరిధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా ఫిరంగిపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. 321 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈసందర్భంగా గర్భిణులు, బాలింతలు రక్తహీనత తొలగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార పదార్థాలు గురించి వైద్యురాలు పి.ఎస్తేరురాణి అవగాహన కల్పించారు. ప్రతిరోజు పోషకవిలువలతో కూడిన ఆకుకూరలు, క్యారెట్, బీట్రూట్, పాలు, కోడిగుడ్లు వంటి పదార్థాలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటరమణ, హెచ్‌వీ అన్నమేరి, ఎంఎల్‌హెచ్‌పీ గోవర్ధన, ఏఎన్‌ఎం భారతీజ్యోతి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



సత్తెనపల్లి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన పట్టణంలోని విజేత బార్ అండ్ రెస్టారెంట్ ఎదుట మంగళవారం జరిగింది. వివరాల మేరకు..పట్టణానికి చెందిన షేక్ ముస్తఫా (46) రోడ్డుపై వెళ్తుండగా గుంటూరు వైపు నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ముస్తఫా పైనుంచి కారు వెళ్లడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని హుటాహుటిన చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. చెవుల్లో నుంచి రక్తస్రావం కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెనాలిలో కూటమి అభ్యర్థి మనోహర్ గెలుపు

- తొలిరౌండ్ నుంచి ఏకపక్షంగా సాగిన కౌంటింగ్
- 48,112 ఓట్ల ఆధిక్యత

తెనాలిరూరల్: తెనాలి అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పోటీ చేసిన కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ విజయం సాధించారు. తన సమీప అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్‌పై 48,112 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. తొలి రౌండ్‌లోనే మనోహర్‌కు 7,354 ఓట్లు రాగా శివకుమార్‌కు 3,520 ఓట్లు పోలయ్యాయి. అక్కడి నుంచి వరుసగా 21 రౌండ్లలోనూ మనోహర్ ఆధిక్యం కొనసాగింది. ఆయనకు మొత్తం ఈవీఎంల ద్వారా 1,21,927 ఓట్లు రాగా, శివకుమార్‌కు 74,682 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్‌లో మనోహర్‌కు 2,034 ఓట్లు పోల్ అవగా శివకుమార్‌కు 1,167 ఓట్లు దక్కాయి. కాగా ఈ ఎన్నికల్లో తెనాలి అసెంబ్లీ నియోజకవర్గంలో నోటాకు ఈవీఎంలో 1,382 ఓట్లు పడగా పోస్టల్ బ్యాలెట్‌లో 30 ఓట్లు వచ్చాయి. మొత్తం 3,626 పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో 359 తిరస్కరణకు గురయ్యాయి. మొత్తం 2,06,355 ఓట్లు పోలవగా మనోహర్‌కు 1,23,961 ఓట్లు, శివకుమార్‌కు 75,849 ఓట్లు దక్కాయి.



రిటర్నింగ్ అధికారి ప్రఖర్ జైన్ నుంచి డిక్లరేషన్ తీసుకుంటున్న మనోహర్

మనోహర్‌దే రికార్డు మెజార్టీ

తెనాలిరూరల్: తెనాలి నియోజకవర్గంలో నాదెండ్ల మనోహర్ రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించిన అభ్య ర్థిగా ఆయన రికార్డులకెక్కారు. నియోజకవర్గా నికి 1952 నుంచి ఇప్పటి వరకు 16 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆలపాటి వెంకట్రామయ్య, దొడ్డప నేని ఇందిర, నాదెండ్ల భాస్కరావు, కొణిజేటి రోశ య్య వంటి రాజకీయ ఉద్దండులు పోటీ చేశారు. వీరి లో అత్యధిక మెజార్టీ సా.దించిన అభ్యర్థిగా దొడ్డపనేని ఇందిర పేరిట ఇప్పటి వరకు రికార్డు ఉంది. 1967లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన ఆమె, స్వతంత్ర అభ్యర్థిపై 32,335 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఇప్పటి వరకు ఇదే నియోజకవర్గంలో రికార్డుగా ఉంది. తాజా ఎన్నికల్లో ఆ రికార్డును మనోహర్ తిరగరాశారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్‌పై 48,112 ఓట్లతో గెలుపొందారు.



దొడ్డపనేని ఇందిర (ఫైల్)

భక్తిప్రపత్తులతో సాయి సత్య వ్రతాలు



సాయి సత్య వ్రతంలో భక్తులు



ప్రత్యేక అలంకరణలో బాబా

నగరంపాలెం: స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ షిర్డీ సాయినాథ మందిరంలో 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. ఉదయం మంగళ ధ్వని, కాకడా హారతి, బాబా వారికి రుద్ర నమక చమకాలతో పంచామృతాభిషేకం, అలంకార పూజ, అష్టోర సహస్ర నామార్చనలను పేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సామూహిక సాయి సత్య వ్రతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం సాయి చాలీసా, గురుచరిత్ర పారాయణం జరిపారు. కార్యక్రమాలల్ని ఆలయ అధ్యక్షుడు మామిడి సీతారామయ్య, గౌరవ అధ్యక్షుడు మామిడి రామారావు పర్యవేక్షించారు.

నిబంధనలు అతిక్రమించి విజయోత్సవాలు

కొల్లూరు : ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా టీడీపీ, జనసేన శ్రేణులు విజయోత్సవ ప్రదర్శనలు నిర్వహించడం విమర్శలకు తావిచ్చింది. ఎన్నికల అనంతరం మంగళవారం ఓట్ల లెక్కింపు నేపథ్యంలో రెండ్రోజుల పాటు ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, ప్రదర్శనలు, బాణాసంచా కాల్చరాదన్న ఎన్నికల సంఘం ఆదేశాలకు విరుద్ధంగా కొల్లూరులో మంగళవారం మధ్యాహ్నం నుంచి టీడీపీ, జనసేన శ్రేణులు ప్రదర్శనలు చేస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యారు. మధ్యాహ్నం నుంచి టీడీపీ, జనసేన శ్రేణులు ద్విచక్ర వాహనాలకు ఆయా పార్టీల జెండాలను కట్టుకుని ప్రదర్శనగా వీధుల్లో సంచరిస్తూ బాణాసంచా కాలుస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలను బేఖాతరు చేశారు. సాయంత్రం మండలంలోని పలు గ్రామాలకు చెందిన టీడీపీ, జనసేన శ్రేణులు భారీగా వీధుల్లోకి తరలివచ్చి ప్రదర్శన నిర్వహించడం విమర్శలకు దారితీసింది. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుకుంటూ, వీధుల్లో డప్పుల విన్యాసాల నడుమ ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్లతో హల్‌చల్ చేస్తూ ప్రదర్శనలు నిర్వహించినా ఎన్నికల నిబంధనలను అమలు చేయాల్సిన పోలీసు, రెవెన్యూ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మతి స్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య



వెల్దుర్తి: మతి స్థిమితం లేని ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన బొమ్మనబోయిన సిద్దయ్య (33) ఎంఏ చదువుకొని ఉద్యోగం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉద్యోగం రాకపోవటంతో రెండేళ్ల నుంచి మతి స్థిమితం కోల్పోయాడు. ఈ నెల 2వ తేదీన ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి.. సాయంత్రం వరకు సిద్దయ్య తిరిగి ఇంటికి రాకపోవటంతో బంధువులు గ్రామంలో విచారించినా ఎక్కడా లేడు. మంగళవారం ఉదయం గ్రామ సమీపంలోని గంగలకుంట రోడ్డుకు పక్కన గల చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సిద్దయ్య మృతదేహాన్ని చెట్టు నుంచి తొలగించి పోస్టుమార్టం నిర్వహించారు. సిద్దయ్య తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. అనంతరం బొమ్మనబోయిన పెద బ్రహ్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చారిత్రక స్థలం పరిరక్షణ ఎక్కడ?

దృష్టిపెట్టని యంత్రాంగం



మల్లెపాడులోని దిబ్బ



దిబ్బ మీద ఉన్న వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న రావి చెట్టు

తెనాలిరూరల్: తెనాలికి ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. తెనాలి రామకృష్ణ కవి ఆ నేపథ్యానికి మరింత ఖ్యాతి తెచ్చారు. అయితే తెనాలిలోనే ఉన్న ఓ చారిత్రక స్థలం ప్రస్తుతం ఆదరణ లేక కునారిల్లుతోంది. తెనాలికి ముందే నాగరిక ప్రాంతంగా విరాజిల్లిన లోహ యుగపు జనావాసం వుల్లెపాడులోని చారిత్రక స్థలం పరిరక్షణకు ప్రభుత్వం ఇంకా ఉపక్రమించలేదు. రక్షిత స్థలంగా ప్రకటించిన పురావస్తు శాఖ, దీని పరిరక్షణ కోసం ఏర్పాట్లు చేసినా ఆక్రమణలు తప్పలేదు. కంచె తొలగించి రాకపోకలు సాగించటమే కాదు, స్థానికులు బహిర్భూమిగా వినియోగిస్తున్నారు. నివాసాలు, గడ్డివాములు, పశువుల పాకలు సరేసరి! క్రీస్తు పూర్వం ఒకటో శతాబ్దం, క్రీస్తు శకం రెండో శతాబ్దం వుధ్య శాతవాహనుల కాలం నాటి జనావాసంగా వుల్లెపాడును పేర్కొంటారు. తవ్వకాల్లో బయటపడిన నలుపు, ఎరుపు కలిగిన ఎర్రని వుట్టి పాత్రలు, వుట్టి పూసలు, ప్రత్యేక కొలతలు కలిగిన ఇటుకల్లో ఈ ఆనవాళ్లు కనిపించాయి. 1882లో ఈ ప్రాంతంలో పర్యటించిన అప్పటి కృష్ణా జిల్లా కలెక్టర్ రాబర్ట్ సివెల్, ఇక్కడ తొలి చారిత్రక (శాతవాహనుల కాలపు) జనావాసపు అవశేషాలున్నట్టు గుర్తించారు. అప్పట్లో గుంటూరు ప్రాంతం కృష్ణాజిల్లా పరిధిలో ఉండేది. ఆ తర్వాత దాదాపు 90 ఏళ్లకు అంటే 1970 ప్రాంతంలో ఆ ప్రదేశాన్ని పురావస్తు చట్టం (1960) ప్రకారం చారిత్రక స్థలంగా ప్రభుత్వం ప్రకటించింది. 1987-89లో రెండుసార్లు 2.5 ఎకరాల విస్తీర్ణంలో పురావస్తు శాఖ చేసిన తవ్వకాల్లో ఇక్కడ తొమ్మిది మానవ నివాస పొరలను కనుగొన్నారు. ఆ ప్రాంతం క్రీస్తు పూర్వం అయిదో శతాబ్ది నుంచి క్రీ.శ మూడో శతాబ్ది వరకు ఎనిమిది శతాబ్దాల పాటు వర్ధిల్లిన నాగరిక కేంద్రంగా గుర్తించారు. పూర్వం ఈ గ్రామం 'ప్రతీ పాలపురం', 'పిథుండ నగరం' అయివుండొచ్చనే అభిప్రాయముంది. ఈ గ్రామానికి ధాన్య కటకం జనపదం . భట్టిప్రోలు నగరంతోనూ సంబంధాలుండేవి. ఇక్కడ లభించిన ఇటుకల పరిమాణం, భిక్షాపాత్రలు, రోమను మట్టి పాత్రల నమూనాలతో ఈ అభిప్రాయానికొచ్చారు. ఇక్కడి కట్టడాల్లో ఇటుక, మట్టి మినహా పాలరాతి ప్రస్తావనే లేనందున అమరావతి, చేబ్రోలుకన్నా పురాతనమైందనే వాదన ఉంది. 1987లో తవ్వకాల అనంతరం. చుట్టూ ఇనుప కంచె వేసి బోర్డు, గేటు నిర్మించారు. కాపలాదారును ఉంచారు. ఆ తర్వాత ఇటుకేసి చూడలేదు. సహజంగానే ఆక్రమణలు మొదలయ్యాయి. కొన్ని ఇళ్లు, గడ్డివాములు చొచ్చుకువచ్చాయి. నాలుగైదు సెంట్ల స్థలంలో భారీగా వుట్టిని తవ్వేసుకున్నారు. చారిత్రక స్థలం ఆనవాళ్లు కరిగిపోతున్నాయి.

నిధులు కేటాయించినా కానరాని అభివృద్ధి..

ప్రస్తుతం ఫెన్సింగ్, గేటు కనిపించటం లేదు. పురావస్తు శాఖ బోర్డు మాత్రమే కనిపిస్తోంది. ఇందులోంచి స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. బహిర్భూమిగా వినియోగిస్తున్నందున అటువైపు నడవటానిక్కూడా ఇబ్బందిగా ఉంది. పాముల సంచారం అధికమేనంటున్నారు. ఈ ప్రదేశం పరిరక్షణకు 13వ ఆర్థిక సంఘం నిధులు వచ్చాయని అప్పట్లో అధికారులు చెప్పినా, పనులు జరిగిన జాడ లేదు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక 14వ ఆర్థిక సంఘ నిధులు రూ. 35 లక్షలు కేటాయించినట్టు అప్పటి తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రకటించారు. ఆ నిధులు తాత్కాలిక రక్షణ చర్యలకు మినహా మరెందుకూ సరిపోవు. కొద్దినెలల తర్వాత అవి కూడా నిరుపయోగమవుతాయి. అయినా కనీసం ఒక్క ఇటుక వేసిన సందర్భమే లేదు. మరిప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో ఇప్పటికైనా రక్షణ చర్యలు చేపడతారా అన్న ప్రశ్న గ్రామస్తుల్లో వ్యక్తమవుతోంది. పాటి దిబ్బగా పిలుచుకునే ఈ చారిత్రక ప్రదేశంలో మళ్లీ పూర్తిస్థాయిలో తవ్వకాలు జరిపించి, సందర్శనీయ స్థలంగా తీర్చిదిద్దినపుడే ప్రయోజనకరం కాగలదని వారు అభిప్రాయ పడుతున్నారు.

అణువణువు ఆధ్యాత్మికం..సర్వ మతాల సమాహారం

- ఆధ్యాత్మిక ప్రాంతంగా విరాజిల్లుతున్న భట్టిప్రోలు
- కుల, మతాలకు అతీతంగా వేడుకలు
- చారిత్రక ఆలయాలకు పుట్టినిల్లుగా ప్రసిద్ధి
- పునీత శౌరి దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు

భట్టిప్రోలు: భక్తిభావం, ఆధ్యాత్మిక వాతావరణం, ఎటు చూసినా చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్న ఆలయాలతో భట్టిప్రోలు మండలం విరాజిల్లుతోంది. పురాతన దేవాలయాలకు పుట్టినిల్లుగా పేరు గాంచింది. ఉషోదయ వేళ గ్రామాల్లోని ఆలయాల నుంచి వినిపించే భక్తి గీతాలు వీనుల విందు చేస్తుంటాయి. నిత్యం పూజలు, అభిషేకాలతో ఆధ్యాత్మిక పరిమళాలు వెల్లివిరుస్తుంటాయి. కుల మతాలకు అతీతంగా గ్రామస్తులు పండుగలు, ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుపుకోవడం ఇక్కడ ఆనవాయితీ.

భట్టిప్రోలులో ప్రాచీన బౌద్ధ స్తూపం

భారతదేశంలో అత్యంత ప్రాచీన స్థలాల్లో ఒకటిగా నిలిచేది భట్టిప్రోలు బౌద్ధ స్తూపం. దాదాపు 3 వేల సంవత్సరాల క్రితం భట్టిప్రోలు వాణిజ్య, విద్యా కేంద్రంగా విరాజిల్లింది. ఇక్కడ బుద్ధుని అస్థికలపై కట్టిన స్మారక స్థూపమే భట్టిప్రోలు మహా స్థూపంగా గుర్తింపు పొందింది. క్రీ.పూ 500 సంవత్సరాల క్రితం భట్టిప్రోలు ప్రతీపాలపురం అనే పేరుతో ఏర్పడింది. ఇక్ష్వాకురాజు యశోదరుడు ఈ నగరాన్ని నిర్మించాడని చెబుతారు. 1870లో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి చెందిన బాస్వెల్ కృషితో భట్టిప్రోలు చరిత్ర తిరిగి వెలుగులోకి వచ్చింది. 1871లో వాల్టర్ విలియట్, 1874లో నారీస్, 1882లో రాబర్ట్ సీవెల్, 1892 అలెగ్జాండర్, 1894లో బుల్హర్, 1970లో డాక్టర్ ఆర్ సుబ్రహ్మణ్యం జరిపిన తవ్వకాల వల్ల భట్టిప్రోలు చరిత్ర ఆధునిక ప్రపంచానికి తెలిసింది.

శతాబ్దాల చరిత్ర కలిగిన శివాలయం

శతాబ్దాల చరిత్ర కలిగిన అతి ప్రాచీన దేవాలయాల్లో భట్టిప్రోలు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి దేవాలయం ఒకటి. ఇక్కడ ప్రతి ఏడాది ఫాల్గుణ శుద్ధ పౌర్ణమికి రథోత్సవం జరుగుతుంది. భట్టిప్రోలు 'తిరునాళ్ల' గా ఇది ప్రసిద్ధి గాంచింది. ఈ శివాలయంలోని శివలింగం 14వ శతాబ్దం నాటిది. స్వామివారి కల్యాణం ముగిసిన వెనువెంటనే ముఖ్య ఘట్టమైన రథోత్సవం జరుగుతుంది. దాదాపు 40 అడుగుల ఎత్తు, 45 అడుగులు చుట్టు కొలత ఉండే ఈ రథం పురాతన కాలం నాటిది. దీనిని ఆ రోజు భక్తులు పెద్ద మోకులతో (తాళ్ళతో) లాక్కొని వెళతారు. దేవాలయం వద్ద నుంచి స్వామి వారి అత్తవారి ఇల్లు అయిన అద్దేపల్లి అమ్మవారి చెట్టు వద్ద వరకు శ్రమతో లాక్కెళుతుంటారు.

అభిముఖాలుగా శివ వైష్ణవాలయాలు

చరిత్ర పుటల్లో ప్రాముఖ్యతను సంతరించుకుని భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్న భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామంలో కొలువైన శ్రీ భూనీళా సమేత శ్రీ వరదరాజస్వామి వారి దేవాలయం ఒకటి. ఇది అతి ప్రాచీనమైన దేవాలయం. వ్యాఘ్ర పాద మహర్షి ఆశ్రమం. శ్రీ రాజరాజ నరేంద్రుని దృష్టిని ఆకర్షించిన పవిత్ర క్షేత్రం. ఈ దేవాలయాన్ని 1512వ సంవత్సరంలో బెజవాడ సామ్రాజ్యాధినేతలు పునః ప్రతిష్ఠించినట్లు దేవాలయంలో శాసనాలు ఉన్నాయి. పెదపులివర్రులో కొలువైన చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ బాలా త్రిపురసుందరి సమేత శ్రీ రాజరాజ నరేంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాలు మహా శివరాత్రి పర్వదినాల్లో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ రెండు దేవాలయాలు పరస్పర అభిముఖంగా ఉండటం ప్రత్యేకత.

శివరాత్రికి ముస్తాబయ్యే బాలకోటేశ్వరుడు

భట్టిప్రోలులో కొలువైన శ్రీ కంచి కామాక్షి సమేత శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవాలయంలో మహా శివ రాత్రి ఉత్సవాలు జరుగుతాయి. ఈ దేవాలయానికి రెండున్నర శతాబ్దాలకు పైగా వెల్లటూరు వంశీకులు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. శివరాత్రికి రైతులు పశు సంపదను తీసుకువచ్చి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తారు.



ఐలవరంలో దివ్య జంట రథోత్సవాలు(ఫైల్)

మత సామరస్యానికి ప్రతీకగా పునీత శౌరీ పండుగ

ఓలేరులోని పునీత ఫ్రాన్సిస్ శౌరి వారి దేవాలయ చరిత్ర ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ దేవాలయం 1770లో విచారణ ఫాదర్ మానెంటి స్వాముల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. 1784లో ఔస్టీ స్వాముల వారు దేవాలయాన్ని నిర్మించారు. ఆ తరువాత అనేక పర్యాయాలు ఈ దేవాలయానికి మరమ్మతులు చేశారు. దేశంలో పునీతశౌరీ వారి పేరిట గోవా తరువాత రాష్ట్రంలో ఓలేరు, నరసరావుపేట, ముట్లూరు, మేళ్లవాగు రెడ్డివారిపాలెం, కాట్రపాడు, నల్లపాడులలో ఈ దేవాలయాలు ఉన్నాయి. ఓలేరు దేవాలయం శిథిలావస్థకు చేరడంతో ఈ దేవాలయం సమీపంలో నాలుగేళ్ల క్రితం నూతన దేవాలయాన్ని నిర్మించారు.

గోవాలోని శౌరీ దేవాలయానికి వెళ్ళలేని భక్తులు ఓలేరు దేవాలయాన్ని సందర్శిస్తుంటారు. కులమతాలకు అతీతంగా శౌరి వర్ధంతిని పండుగలా జరుపుకుంటారు.

భట్టిప్రోలు పంచాయతీకి ఢిల్లీ స్థాయిలో పేరు

భట్టిప్రోలు పంచాయతీకి ఢిల్లీ స్థాయిలో పేరుందంటే ఆశ్చర్యం కలుగక మానదు. కోర్టులో పరిష్కారం కాని సమస్యలు కూడా భట్టిప్రోలులో పరిష్కారమవుతాయనే నానుడి ఉంది. ఇప్పటికీ కూడా ఎక్కడైనా తగాదాలు గానీ, డబ్బు విషయంలో ఘర్షణలు గానీ చోటు చేసుకుంటే భట్టిప్రోలు పంచాయతీ చేయండని చెబుతుంటారు. గతంలో సమస్యలను స్థానిక గ్రామ దేవత శ్రీ దండి పార్వతి అమ్మవారి సన్నిధిలో ఉండే రావి చెట్టు రచ్చబండ వద్ద పరిష్కరించేవారని పలువురు పెద్దలు చెబుతుంటారు. అద్దేపల్లికి ఆముదం ఎంత ప్రసిద్ధో భట్టిప్రోలు పంచాయతీకి అంత పేరుంది. ఈ రచ్చబండపై గతంలో 'చిరంజీవులు' సినిమాకు సంబంధించి పంచాయతీ సన్నివేశాలు ఇక్కడ చిత్రీకరించారు. నాగుల చవితి పర్వదినాన్ని ఆబాలగోపాలం సమీపంలో ఉన్న పుట్టల వద్దకు తండోపతండాలుగా తరలి వెళ్ళి పూజలు నిర్వహిస్తారు. భట్టిప్రోలులో దేవతల గుడిగా ప్రసిద్ధి గాంచిన శ్రీ గంగాపార్వతీ సమేత శ్రీవిశలేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక దీపోత్సవం వైభవంగా జరుగుతుంది. ఈ దేవాలయం నుంచి బౌద్ధస్తూపం వరకు స్వర్గ మార్గం ఉందని నానుడి.

మత సామరస్యానికి ప్రతీక మసీదు-దేవాలయం

మతాల పేరుతో వర్గాలుగా చీలి మానవత్వం మంటగల్పి మారణ హోమం సృష్టిస్తున్న ప్రస్తుత విధానాలకు పూర్తి విరుద్ధంగా మసీదు-దేవాలయం పక్కపక్కనే ఒక అడ్డుగోడతో తరాలు తరబడి కొనసాగుతున్నాయి. అద్దేపల్లి పొలిమేర పక్కనే ఉన్న ఈ మసీదు, శివాలయాన్ని తరాల క్రిందట నిర్మించారు.ప్రతి రోజు మసీదులో 5 సార్లు నమాజులు జరుగుతుంటాయి. శివాలయంలో ప్రతి ఏటా కార్తీక మాసంలో ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు జరుగుతాయి. భట్టిప్రోలులో కొలువైన శ్రీ భ్రమరాంభ సమేత మల్లేశ్వర స్వామి వారి అత్తవారి ఇల్లు అద్దేపల్లి కావటం గమనార్హం.

జంట రథాల తిరునాళ్ల

భట్టిప్రోలు మండలం ఐలవరంలో కొలువైన శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనారుషి స్వామి వారు, శ్రీ మార్కండేయ ఈశ్వర భద్రావతి సమేత శ్రీ భావనారుషి స్వామి వారి కల్యాణ మహోత్సవాలు ప్రతి ఏటా వైశాఖ శుద్ధ పౌర్ణమికి వైభవోపేతంగా జరుగుతాయి. కాళవాసురుడు, మూలకాసురుడు అనే రాక్షసులు దేవ దానవులను చిత్ర హింసలకు గురి చేస్తుంటే వారిని సంహరించడం కోసం 20 వేల మంది రుషులు చేసిన యజ్ఞగుండంలో నుంచి అవిర్భవించిన 16 సంవత్సరాల బాలుడే భావనారుషిగా పురాణ ఇతిహాసాల వలన తెలుస్తుంది. భావనారుషే మొట్ట మొదటిగా వస్త్రాలను సృష్టించి ప్రపంచానికి అందిచాడనే నమ్మకం ఆయని సంతతి వారైన చేనేత కార్మికులైన పద్మశాలీయుల్లో ఉంది. తమకు జీవనోపాధిని కల్పించిన ఆ మహనీయుడిని తమ కులానికి మూలపురుషుడిగా భావిస్తూ పద్మశాలీయులు ఆయనను పూజిస్తుంటారు. ఎంతో చరిత్ర కలిగిన స్వామి వార్ల పట్ల భక్తి ప్రపత్తులతో ప్రతి ఏటా ఈ కల్యాణోత్సవాలు నిర్వహిస్తున్నారు.

- భట్టిప్రోలు విశలేశ్వర స్వామి దేవాలయంలో నంది విగ్రహం అత్యంత అరుదైనది. ఈ నందికి ఒక చెవి మాత్రమే విరిగి ఉన్నది. పూర్వం నందీశ్వరుడు రాత్రి వేళల్లో నిజ రూపమున విహారం చేసి పంట పొలాలు ధ్వంసం చేయడంతో రైతులు దైవ లీలను గుర్తించగా ఎద్దుపై దెబ్బ వేయగా చెవికి గాయమైంది. ఇదే ఆలయంలో మహా నాగ పడిగ దర్శనమిస్తుంది. ఇది బౌద్ధుల కాలము నాటిది. ఈ విగ్రహాన్ని పూజించిన యెడల నాగదోషాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.
- వెల్లటూరులో ప్రథమ పూజాధిపతి శ్రీ సిద్ధి బుద్ధి సమేత శ్రీ గణపతి స్వామి దేవాలయాల ఆవరణలో పంచాయతన దేవాలయాలు ఉన్నాయి. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం కూడా భట్టిప్రోలులో ఉంది. ఇక్కడ అమ్మవారి జయంతి సందర్భంగా రథోత్సవం నిర్వహిస్తారు. కోనేటిపురంలో కొలువైన శ్రీ వేంకటేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, భట్టిప్రోలు, ఐలవరం, వెల్లటూరు, పడమటివారిపాలెం గ్రామాల్లో కొలువైన శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వార్లు, భట్టిప్రోలు రథం సెంటర్లోని శ్రీ సాయిబాబా వారు, సాధన మండలిలో శ్రీ కృష్ణుడు, భట్టిప్రోలు, అద్దేపల్లి, ఐలవరం, సూరేపల్లి, వేమవరం, వెల్లటూరు, పెదపులివర్రు, ఓలేరు, గొరిగపూడి, గ్రామ దేవతలు శ్రీ దండి పార్వతి, గుండి పార్వతి, అడెమ్మ, పైడమ్మ, పుట్లమ్మ, పోలేరమ్మ, ముత్యాలమ్మ, కట్లమ్మ, మహాలక్ష్మమ్మ, గోగులమ్మ, ఓలేటమ్మ, దేశమ్మ తల్లి దేవాలయాలు, ప్రతి మూడేళ్లకోసారి జరిగే జంపనివారిపాలెం గ్రామ దేవత శ్రీఅంకమ్మ తల్లి, కోనేటిపురంలో కొలువైన పడమటివారి అంకమ దేవర సంబరాలు ఘనంగా జరుగుతాయి. భట్టిప్రోలులోని శ్రీ వేణు గోపాలస్వామి, శ్రీ సంతాన వేణు గోపాలస్వామి, ఐలవరం, వెల్లటూరు, గొరిగపూడి, ఓలేరు గ్రామాల్లో శివాలయాలు ఉన్నాయి. భట్టిప్రోలులోని ఆర్‌సీఎం చర్చికి ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. ఇవే కాక ప్రతి గ్రామం, వాడల్లో రామాలయాలు, ముస్లింలు నివసించే గ్రామాల్లో ఈద్గాలు మనకు దర్శనమిస్తాయి.



రేపల్లె పట్టణంలో నిర్మానుష్యంగా మారిన ప్రకాశం స్కూల్ రోడ్డు



జన సంచారం లేక వెలవెలబోతున్న ప్రధాన రహదారి

రేపల్లెలో రహదారులు నిర్మానుష్యం

- 144 సెక్షన్ అమలుతో ఇళ్లకే పరిమితమైన జనం
- ముందస్తు ప్రచారంతో స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసిన వ్యాపారులు

రేపల్లె రూరల్: ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భాగంగా రేపల్లె నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 144 సెక్షన్‌ను అధికారులు మంగళవారం అమలు చేశారు. రేపల్లె పట్టణంలో 144 సెక్షన్ అమలు చేస్తూ ప్రచారం నిర్వహించటంతో పాటు దుకాణాదారులు, ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించారు. యజమానులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేశారు. దీంతో ప్రజలు ఇండ్లకే పరిమితం కావటంతో రహదారులన్నీ బోసిపోయాయి. ఏ ప్రాంతం చూసినా వెలవెల బోతోంది.

వ్యాధుల నిర్మూలనపై దృష్టి సారించాలి

భట్టిప్రోలు: వ్యాధుల నుంచి కోళ్లను సంరక్షించుకోవాలని పశువైద్యాధికారి బి.లక్ష్మీ రంజిత తెలిపారు. వయస్సు, జాతి, లింగ భేదాలతో కోళ్లను వేర్వేరు గదుల్లో ఉంచాలన్నారు. వాటికి చల్లని, పరిశుభ్రమైన నీటిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలన్నారు. షెడ్‌లో గాలి, వెలుతురు బాగా ప్రసరించేలా చూడాలన్నారు. అన్నింటికీ ఒకేసారి టీకాలు వేయించాలని ఆ తర్వాత విటమిన్ల టానిక్‌లు వాడాలని తెలిపారు. నట్టల నివారణ, బాహ్య పరాన్న జీవుల నిర్మూలనకు మందులు వాడుతుండాలని పేర్కొన్నారు. యాంటీ బయోటిక్స్‌ను ఎక్కువ రోజులు వాడితే కోళ్లల్లో పెరుగుదల లోపిస్తుందని, పశువైద్యుని సలహా మేరకు వాడాలని సూచించారు.

అనుమతులు లేకుండా ర్యాలీలు వద్దు

రాజుపాలెం: ఎన్నికల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో మండలంలోని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ షమీర్ బాష బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం ఎస్ఐ సమస్యాత్మక గ్రామాలను సందర్శించి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నారు. 6వ తారీకు నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపారు. సమన్వయం పాటించాలని, ర్యాలీలు ఊరేగింపులు నిర్వహించరాదని హెచ్చరించారు.